విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 14 ఆగస్టు 2025 8 పేజీలు

- బాపట్ల జిల్లాలో భారీ వర్షాలు
- మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షం
- జలమయంగా ప్రధాన రోడ్లు
- పొంగిపొర్లుతున్న కాలువలు, డ్రైనేజీలు
- చెరువులను తలపిస్తున్న పంట పొలాలు
- కన్నీరు పెడుతున్న కర్షకులు

కుండపోత..గుండెకోత

విశాలాంధ్ర – బాపట్ల :
బాపట్ల జిల్లాలో గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచి ఏకదాటిగా కురుస్తున్న వర్షాలు దాటికి జిల్లాలోని వేమూరు, రేపల్లె, చీరాల, బాపట్ల నియోజకవర్గాల్లో అత్యధిక వర్షపాతం నమోదయింది. జిల్లాలోని డెల్టా ప్రాంతమైన వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గం రైతులు వరి నాట్లు వేశారు. కొన్ని ప్రాంతాల్లో వెద సాగు చేపట్టగా మరికొన్ని ప్రాంతాల్లో కూలీలతో నాట్లు వేయించారు. గత కొన్ని రోజులుగా భానుడు భగభగలతో అల్లాడిపోయిన జిల్లా ప్రజలు రైతాంగం వర్షాల కోసం ఎదురు చూశారు. అయితే సోమవారం సాయంత్రం వరకు ఎండ విపరీతంగా ఉన్న రాత్రికి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై రాత్రంతా వర్షం కురిసింది. అప్పటినుంచి బుధవారం రాత్రి వరకు వర్షం కురుస్తూనే ఉండటంతో రైతులు సాగు చేపట్టిన పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. బాపట్ల, చీరాల నియోజకవర్గ కేంద్రాల్లో వర్షం దాటితే ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. అదేవిధంగా పలు పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగి ఇళ్లల్లోకి నీరు చేరుకున్నాయి. అధికారులు పల్లపు ప్రాంతాల్లో ఉన్న నీళ్లను ఇంజన్ల ద్వారా పంపించే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా ఆయా మున్సిపాలిటీల పరిధిలోని కమిషనర్లు కాలువల్లో మిగతా 2 లో ...

బీ అలర్ట్..!

- భారీ వర్షాల హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తం
- అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్
- కలెక్టరేట్లో 1077 నంబరుతో కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టము జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ దిశగా తీసు కోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. చిన్నారులు, మహిళలు, గర్భిణులు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. ప్రజలు వెంటనే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా కలెక్టరేట్లో 1077 టోల్ ఫ్రీ నంబరుతో ఈనెల 16వ తేదీ వరకు 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూమును కూడా ఏర్పాటు చేశారు. మండల, డివిజన్ల స్థాయిలోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజాందోళనలు అణచాలని చూస్తే

ప్రజాగ్రహం తప్పదు..

- క్విట్ కార్పొరేషన్ - క్విట్ అగ్రికల్చర్ ర్యాలీ ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు
- పోలీస్ - ప్రభుత్వ చర్యలపై ఎస్‌కెఎం - రైతు సంఘాల తీవ్ర నిరసన
- ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడంపై నేతల కన్నెర్ర
- నిర్బంధాలతో అణచివేతకు పాల్పడితే గత ప్రభుత్వంకు పట్టిన గతే...
- వ్యవసాయ కార్పొరేటీకరణ అత్యంత దుర్మార్గం..
- ఎస్‌కెఎం ధర్నాలో పలువురు వక్తలు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజాందోళనలను అధికారబలంతో అణచివేయాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పలువురు నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శాంతియుతంగా రైతాంగ సమస్యలపై చేపట్టిన ప్రదర్శనను 30 యాక్ట్ పేరున పోలీస్ అధికారులు అడ్డుకోవడం పట్ల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన క్విట్ కార్పొరేషన్ క్విట్ అగ్రికల్చర్ ప్రదర్శనను ముందస్తు అనుమతి లేదన్న సాకుతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ చర్యలపట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అనుమతి ఉందా అని పలువురు ప్రశ్నించారు. జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సంఘ జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఏపి రైతు సంఘం, అఖిలభారత రైతుకూలి సంఘం, కిసాన్ కాంగ్రెస్, సిపిఎమ్, కాంగ్రెస్ పార్టీ, పలు ప్రజాసంఘాల నేతలు ట్రాక్టర్లు, మోటార్ బైకులు,జెండాలతో ప్రదర్శన చేపట్టడానికి ఉదయం పది గంటలకు మినీ స్టేడియంకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న సీఐలు వై.నాగరాజు, ఎం.వెంకటకృష్ణ, ఎం.శ్రీనివాసరావులు పోలీస్ సిబ్బందితో మినీ స్టేడియం వద్దకు చేరుకుని ప్రదర్శన అడ్డుకున్నారు. జిల్లాలో 30 యాక్ట్ అమలుఉన్నందున ముందస్తు అనుమతి పొందాలని ప్రకటించారు. సమయభావం వల్ల అనుమతి పొందలేక పోయామని రైతు సమస్యలపై శాంతి యుతంగా చేపట్టే ర్యాలీకి అనుమతించాలని కన్వీనర్ రంగారావు విజ్ఞప్తి చేశారు. ప్రదర్శనకు అనుమతించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రాక్టర్లు ఇతర వాహనాలు చీజ్ చేస్తామని, నిరసన కారులను అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. దీంతో ర్యాలీ ప్రదర్శనను ధర్నా కార్యక్రమంగా చేపట్టారు. ఈ సందర్భంగా చుండూరు రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో ఇచ్చిన వ్యవసాయ హామీల అమలుకు చేపట్టిన ప్రదర్శనను పోలీసులు అడ్డుకోవడం దుశ్చర్యపేర్కొన్నారు. బిజెపి తన ఆశ్రిత వ్యాపార వర్గాలకు కొట్లాది రూపాయల సంపదను దోచిపెడుతుందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యలపై రైతాంగ సమస్యలపై ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన కార్యక్రమాలను అడ్డగించటం దుర్మార్గం అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా అరెస్ట్ అయినప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఘటనను ఖండించిందని తామేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన అక్రమ అరెస్టు ఖండించిన ప్రజాస్వామ్య వాదులపై నిరంకుశంగా వ్యవహరించటం పట్ల చంద్రబాబు సిగ్గుపడాలని హితవుపలికారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలు సాగు భూములను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టి, అదే భూములు తనఖా పెట్టి లక్షల కోట్లు ఎగవేతకు పాల్పడిన కార్పొరేట్లకు రూ 16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్రం రైతుల రుణాలను మాఫీ చేయలేదా అని ప్రశ్నించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా ప్రదర్శన చేపట్టిన తమపై పోలీసు యంత్రాంగాన్ని ప్రయోగించి ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నం చేస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

రైతు సంఘ జిల్లా అధ్యక్షులు(మల్లయ్య లింగం భవన్) హనుమారెడ్డి మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని దుయ్య బట్టారు. డేరా బాబా వంటి నేరస్తులకు 40 రోజుల్లో పెరోల్ ఇచ్చి, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న ప్రజాసంఘాలపై ఉక్కు పాదం మోపటం దుర్మార్గమన్నారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ల కప్పగించటం దుర్మార్గమన్నారు. ప్రజా ఉద్యమాలను అణిచివేసి ప్రజల నోళ్ళు నొక్కడం ఎంతోకాలం కొనసాగదని హెచ్చరించారు. రైతు కూలి సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లలిత కుమారి, ఎమ్మెస్ సాయి మాట్లాడుతూ 32 మంది ఆత్మాహుతి తో సాధించిన ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేయటం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద అనుకూల చర్యలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొండ్రగుంట సుబ్బారావు మాట్లాడుతూ దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్న రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదని హితవు పలికారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపే వచ్చిన ప్రజాగ్రహం తట్టుకోలేని చంద్రబాబు ప్రజలపై ధమన కాండను ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. నిర్బంధాలతో ఐదేళ్లు పరిపాలన సాగించలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదా మాట్లాడుతూ అధికార పార్టీ చర్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు అధికార పక్షానికి ఒక నీతి ప్రతిపక్షాలకు ఒక నీతిగా పాలకవర్గం అనుసరిస్తుందని. అధికార పార్టీ చేపట్టే, కార్యకలాపాలకు 30వ యాక్ట్ వర్తించదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడంలో గొర్రెలు తినేవాడు పోయి బర్రెలు తినేవాడు వచ్చిన చందంగా ఉందన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు మాట్లాడుతూ దేశం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని, ప్రజల పక్షాన నిలిచే ప్రజాస్వామ్యవాదులపై ఉక్కుపాగతం మోపుతుందని దుయ్యబట్టారు. దొడ్డి దారిన వ్యవసాయ చట్టాలను అమలుకు కేంద్రం చర్యలు చేపట్టినట్లు ఆయన ఆరోపించారు. నాడు జగన్మోహన్ రెడ్డి బినామీ విశ్వేశ్వర్ రెడ్డికి కరేడు భూములు ఇచ్చేందుకు వ్యతిరేకించిన తెలుగుదేశం ఎన్నికల ముడుపులు పొంది 8348 ఎకరాలు ఇండోస్పోల్ పేర అత్యంత విలువైన సాగు భూములను కట్టబెడుతుందని దుయ్యబట్టారు. కార్యక్రమం లో కిసాన్ మోర్చా నాయకులు సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఇరిగినేని వెంకట నరసయ్య, రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు బెజవాడ శ్రీనివాసరావు, టి శ్రీకాంత్, కనపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

కుండపోత..గుండెకోత

(మొదటిపేజీ తరువాయి)

పుడిక తీయించి వర్షం నీరు నిలవకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను ముమ్మరం చేశారు. మరో కొన్ని రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు రైతులు భయాందోళనకు గురవుతున్నారు. పల్లపు ప్రాంతాల్లో నీట మునిగిన ఇళ్లల్లో వర్షం నీరు పోయే మార్గాలు లేక వర్షం ఆగకుండా కురవటంతో బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. ఇప్పటి వరకు సాగు చేసిన పొలాలు పూర్తిగా నీట మునిగాయని నీరు పోయే మార్గం లేక చేపట్టిన సాగు కోల్పోతున్నామని రైతులు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. వర్షాలు దాటికి గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

జార్జి ఇంజినీరింగ్ కాలేజీకి యూజీసీ 12బి గుర్తింపు

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : జిల్లాలో మొదటి ఇంజనీరింగ్ కళాశాల అయిన మార్కాపురం పట్టణంలోని డాక్టర్ సామ్యేల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలకు యుజిసి (యూనియన్ గ్రాంట్ కమీషన్) 12 బి గుర్తింపును ఇస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు కళాశాల టెక్నికల్ అడ్వయిజర్ మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రెస్మీట్లో వివరాలు వెల్లడించారు. ఈ గుర్తింపు జిల్లాలో 2 కళాశాలలకు మాత్రమే ఉందని, తమ కళాశాలకు యుజిన్ గుర్తింపు ఇవ్వడం సంతోషకరమన్నారు. కళాశాలలో పరిశోధనలకు ఆవిష్కరణలకు యుజిసి నిధులు మంజూరుచేస్తుందని చెప్పారు.

ఏడాది వ్యవధిలో కళాశాలకు నాక్, అటానమస్ తోపాటు 12బి గుర్తింపు రావడం తాము పడిన కష్టానికి ప్రతిఫలమన్నారు. త్వరలో డీమ్డ్ యునివర్సిటీగా కళాశాలకు గుర్తింపు రానుందని ఆయన తెలిపారు. కళాశాలలో చదివిన పలువురు విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించడం గర్వకారణమని అన్నారు. కళాశాలను ఇంకా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలో రెసిడెన్షియల్ ఇంజనీరింగ్ కళాశాల కూడా ఏర్పాటుకానుందన్నారు. అన్ని విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు ప్రవేశపెడుతున్నా మన్నారు. ఈ ఏడాది కూడా రికార్డు స్థాయిలో ఇంజనీరింగ్ విభాగంలో అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు. ఈ ఉత్తర్వులను యుజిసి సెక్రటరీ అజయ్కుమార్ జోషి ఇచ్చినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్. డాక్టర్ ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు. హెచ్డిలు మస్తానయ్య. ఎసి ఖాలీం, కె డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

అరేబియన్ మండి జాతర రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పోతవరం గ్రామస్తులు విజయవాడలోని సిద్ధార్థ నగర్‌లో అరేబియన్ మండి జాతర రెస్టారెంట్ 3 ను విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె మోహన్ రావు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో అరేబియన్ మండి జాతర రెస్టారెంట్లలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మూడో బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ చెనికల మాలకొండయ్య, అండ్ బ్రదర్స్ మానం మల్లికార్జున రావు అండ్ బ్రదర్స్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి, ఏఎన్ ఎన్ ఆర్ అధినేత నర్రా నారాయణ, వివిఎన్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ బాబు అండ్ బ్రదర్స్ బొడ్డు సుధాకర్, రవి, చెనికల నాగేశ్వరరావు, రమణాచార్యులు, మాధవరావు, మానం మల్లికార్జునరావు, కిరణ్, రాజా, రత్తయ్య, రంజిత్ మరియు మానవాళి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వర్షాలు

- జిల్లాలో 1114.8 మి.మీల వర్షపాతం నమోదు
- జిల్లా సరాసరి వర్షపాతం 28.6 మి.మీలు

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్:
బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన జిల్లాలో ఖరీఫ్‌లో సాగయిన పంటలు ఊపిరి పీల్చుకున్నాయి. గత రాత్రి నుండి బుధవారం ఉదయం 8 గంటల వరకు జిల్లాఓ 1114.8 మి.మీలు, జిల్లా సరాసరి 28.6 మి.మీల వర్షపాతం నమోదు అయినది. బుధవారం ఉదయం నుండి కూడ రాత్రి వరకు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు నమోదు అయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాలలో ప్రధాన వాగులు పొంగి పొర్లు తున్నాయి. వాగుల వద్ద పోలీసులు సైతం రక్షణను ఏర్పాటు చేసారు. అందులో అత్యధికంగా మద్దిపాడు మండలంలో 198.4 మి.మీలు నమోదు కాగా , కొమరోలు మండలంలో అత్యల్పంగా 4.0 మి.మీలు నమోదు అయ్యాయి. జిల్లాలో మండలాల వారిగా వర్షపాతం నమోదు ఇలా ఉన్నది. మద్దిపాడు 198.4 మి.మీలు , నాగులుప్పల పాడు 130.4, కొత్త పట్నం 100.6, ఒంగోలు రూరల్, ఒంగోలు అర్బన్ లలో 62.2, దర్శి 61.6, సంత నూతల పాడు 46.8, కురిచేడు , చీమకుర్తిలలో 41.4, తాళ్లూరు 30.0, మర్రిపూడి , హనుమంతుని పాడు 21.8, పుల్లల చెరువు 21.0, త్రిపురాంతకం 20.6, పొదిలి 16.8, యర్రగొండ పాలెం 16.4, కొండపి 14.2, టంగుటూరు 14.2, శింగరాయ కొండ 13.8, దొనకొండ 13.4, అర్ధవీడు 13.2, పెద్దార వీడు 12.8, కొనకన మిట్ట, బేస్త వారి పేట , చంద్రశేఖర పురం (సీఎస్ పురం)లలో 12.6 మి.మీల చొప్పున, మార్కాపురం 12.2, కంభం 11.8, జరుగు మల్లి 10.4, తర్లు పాడు 8.6 , ముండ్లమూరు 8.4, కనిగిరి 8.0, పామూరు 6.8, పొన్నలూరు 6.6, వెలిగండ్ల 6.0, రాచర్ల 5.4, దోర్నాల , పెద చెర్లో పల్లి (పీ సీ పల్లి) లలో 4.6 మి.మీల చొప్పున , గిద్దలూరులో 4.0, కొమరోలులో 4.0 మి.మీల చొప్పున నమోదు అయినది. భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపధ్యంలో మరింత వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. రైతులు ప్రస్తుతం వేసిన పంటలను కాపాడుకోవటానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి (జెడీఏ) శ్రీనివాస రావు కోరారు.

ఎన్ఎస్పీ భూముల నివేదికను త్వరగా పంపాలి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం ఎన్నెస్పి భూములకు సంబంధించిన నివేదిక త్వరగా సమర్పించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళావతి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో ఉన్న ఎన్నెస్పి భూములను జిల్లా అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా మేజర్ కాల్వ ప్రక్కన వున్నా భూములను,బ్రహ్మం గారి కాలానీలో వున్న భూములను పరిశీలించారు. అక్కడ వున్న ఎన్నెస్పి అధికారులు తమకు సంబందించిన భూములను నిర్ధారించి హద్దులు వేసి చూపాలని కోరారు. ఎన్నెస్పికి సంబందించన భూముల వివరాల ప్రకారం కొంత రైతులు సాగు చేస్తున్నారని, కొన్ని నివాస గృహాలుగా మరాయని, మరికొన్ని నివాస స్థలాలుగా మార్చరాని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని నివేదికద్వారా తెలుపాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఇంతగా నివాస గృహాలు ఏర్పాటు చేస్తున్నపుడు ఏమి చేశారని అన్నారు. ఆమెవెంట జిల్లా సర్వేయర్ గౌష్ బాషా, ఎన్నెస్పి ఈ ఈ రామకృష్ణ, డి ఈ విజయలక్ష్మి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ సైదారావు,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది,ఎన్నెస్పి సిబ్బంది వున్నారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వివిధ రకాల రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయం. కుల ధృవీకరణ పత్రాలు ఆలస్యం చేయకుండా అందించాలన్నారు. అన్నదాత సుఖీభవ అర్జీలను పెండింగ్ లేకుండా చేయాలన్నారు. తుఫాను హెచ్చరికల నే పద్యంలో అధికారుల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలకు వాగులు పొంగిన సమయాలలో వాగులోకి దిగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అన్ని గ్రామాలలో ఎఫ్ పి ఓ ఎల్ ఆర్(మ్యుటేషన్) చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆర్ శ్రీకాంత్, ఆర్ ఐ పి వీఎస్ ఆర్ మూర్తి, వీఆర్వోలు పి శేషగిరిరావు, బి గురవయ్య, కావూరి దయానందం, చల్లా బ్రహ్మ తేజ, రాఘవరెడ్డి, అయ్యప్ప రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుజాత, నాగేశ్వరరావు. పెద్దన్న, కోటయ్య, దేవకాంత్,శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు బీమా నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు వివిధ రకాల సాగుచేసిన పంటలను పంటల బీమాలో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు అన్నారు. మండలంలోని సింగనపాలెం, వేంపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలకు పంటలబీమా నమోదు చేసుకునే రైతులు పొలం పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు, పంటల సాగు ధ్రువీకరణ పత్రాల జిరాక్సును మీసేవ లేదా, సిఎస్సి సెంటర్లలో నమోదు చేయించుకోవాలన్నారు. పంటల బీమా ప్రీమియం ఎకరానికి వరి860 రూ, కంది430 రూ, సజ్జ156 రూ, మిరప4500 రూ, మినుము205 రూ, నువ్వులు180 భీమా చెల్లించాలన్నారు. బీమా నమోదు ఆఖరు తేది అన్ని పంటలకు 14వ తేదీ లోపు చెల్లించాలన్నారు. వరికి 31వ తేదీ లోపు భీమా చెల్లించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేమూరి శ్రీ కీర్తి రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు కే వీరాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఆగస్టు నెలలో జరుగు రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపు నిచ్చారు. త్రిపురాంతకం మండలంలోని మిరియంపల్లి గ్రామంలో సీపీఐ రాష్ట్ర 28వ మహాసభల కరపత్రాల పంపిణి, నిధుల సేకరణ కార్యక్రమం బుధవారం చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆగస్టు నెలలో 23 న జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. గ్రామంలోని సీపీఐ నాయకులను, రైతు సంఘం నాయకులను, కార్మికులను కలుసుకున్నారు. వారి యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబంలో వున్నా ప్రతి ఒక్కరిని రాష్ట్ర మహా సభల్లో పాల్గొనాలని ఆహ్వానం అందించారు. ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలిన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సాయపనేని సుబ్బారావు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'దద్దాల'

విశాలాంధ్ర-సిఎస్ పురం :
మండలంలోని చింతపూడి నాగుల వరంలో గ్రామంలో చల్లా శ్రీనివాసులు - నాగలక్ష్మమ్మల కుమారుడు భరత్ వివాహ వేడుకకు హాజరై వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన లికనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో వసంత రాజు, మోరం మొరార్జీ, కుర్రా చిరంజీవి, పిన్నిక మాధవ, వేల్పుల నారాయణ, మేకల వీరాంజనేయులు, పల్నాటి భాస్కర్ రెడ్డి ,వాకమళ్ళ రాజశేఖర్ రెడ్డి, గోగుల వివేక్, కుర్ర వెంకటనారాయణ, మోరం భార్గవ్, పిన్నిక నారాయణ స్వామి, గుమ్మ శరత్, షేక్ రసూల్, బాబు, ఎన్నిక చిన్న, కందెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సి ఎస్ పురం :
వరంగల్ పట్టణానికి చెందిన బోయిడి ప్రసాద్ కుమారుడు నిఖిల్ సాయి, శ్రీయల సంగీత్ వేడుక మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని జి.యం. ఆర్.ఎరేన ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె వి ప్రకాశ్ రావు, కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కదిరి బాలకృష్ణ, సుంకరి అంజనాద్రి,సుంకరి వెంకటాద్రి, వాక సత్యం,జోన్నా భాస్కర్, వాక బాబ్జీ, కదిరి పిచ్చయ్య నాయుడు,సుంకరి రవి, వాక నరసయ్య,కాకినాడ ప్రకాశ్, బోయిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తీవ్ర మోసాలు చేసిన కంపెనీల చర్యలపై ఎంపీ మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : గత 5 సం.లో తీవ్ర మోసాలు చేసిన కంపెనీలపై సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు వారు చేసిన దర్యాప్తులు, మోసాలు, విలువ, తీలుసుకున్న చర్యల మరియు శిక్షల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులుచమాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర కార్పోరేట్ వ్యవహారాలు మరియు రోడ్డు రవాణా - జాతీయ రహదారులు మంత్రిత్వ శాఖల సహాయక మంత్రి హర్ష్ మల్హోత్రా సమాదానమిస్తూ తీవ్ర మోసాలు చేసిన కంపెనీలకు సంబంధించి దేశంలో 2020-21 లో 94 కేసులు, 2021-22లో 95 కేసులు, 2022-23 లో 83 కేసులు 2023-24లో 70 కేసులు మరియు 2024-25లో 61 కేసులు ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు దర్యాప్తులోవున్నాయని, సంబంధిత అధికారి ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు ఆమోదంపై ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు దర్యాప్తులు చేస్తుందని తెలిపారు. 2020-21లో 7 కేసులు, 2021-22లో 13 కేసులు, 2022-23లో 19 కేసులు 2023-18లో 70 కేసులు, 2024-25 లో 22 కేసుల దర్యాప్తులు పూర్తికాగా, వరుసగా 7,5,6,7,3, 2 కేసులపై తీర్పులు ఇవ్వడం, శిక్షలు విధించడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర- వెలిగండ్ల :
మండలంలోని పియన్ వరం, పి. రాళ్లపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని టి.శిల్ప మాట్లాడుతూ ప్రతి రైతు పంట చేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు, అలాగే క్రాఫ్ ఇన్సూరెన్స్ (ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన)లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారన్నారు.

MARKAPUR MUNICIPALITY

e-procurement tender notice

Roc.No.76-2022-E1, Dt: 13-08-2025

NIT. No.35/2025-26 (Single Work Only)

ONUDA Funds Rs.48.20 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurment.gov.in officer inviting bids Commissioner, Markapur Municipality, Markapur, Andhra Pradesh.
Ph: 9704111535

Sd/-XXXXXXXX
COMMISSIONER
MARKAPUR MUNICIPALITY

ఉచిత విద్యా శిక్షణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-మార్కాపురం : మండలంలోని బోడపాడు గ్రామంలో గల చెంచు యానాది కుటుంబాల 35 మంది పిల్లలకు సాయంకాలం ఉచిత విద్యా శిక్షణ కార్యక్రమాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థిని విద్యార్థులను అక్కున చేర్చుకున్న జీసస్ లవ్స్ మినిస్ట్రీస్, మార్కాపురం వారిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి చిన్న బిడ్డలను ఉద్దేశించి మాట్లాడుతూ మంచిగా చదివించాలని, ఎవరిని పనులకు పంపించరాదని, 18 సంవత్సరాల వయస్సు వరకు వారిని చక్కగా చదివించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని వారు తెలియజేశారు. బాల్య వివాహాలు చేయరాదని పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని తెలియజేశారు. అనంతరం పేద పిల్లల కొరకు ఏర్పాటు చేసిన విద్యా శిక్షణ గదిని ప్రారంభించారు. పిల్లలకు కావలసిన విద్యా పరికరములన్నీ పిల్లలకు కావలసిన చెప్పులు, బ్లాక్ బోర్డు, విద్యకు అవసరమైన వస్తువులను తానే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎస్‌బీఐ మేనేజర్ అశ్విని పాల్గొని మాట్లాడుతూ పిల్లలు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని మంచి ఉద్యోగాలు సంపాదించుకొన వచ్చునని, తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ తీసుకొని క్రమముగా బడికి పంపించాలని సూచించారు. పేద విద్యార్థిని, విద్యార్థులకు నూతన వస్త్రముల కొరకు పదివేల రూపాయలను వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్లుపాడు ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ పరిసరాలు మరియు వ్యక్తిగత శుభ్రత గురించి పిల్లలకు చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ శేఖర్ గుర్రం మాట్లాడుతూ ఈ పేద విద్యార్థులకు ప్రతి దినము సాయంకాలమున భోజనమును ఏర్పాటు చేసి అర్హత కలిగిన ఒక ఉపాధ్యాయురాలిని నియమించడం జరిగింది. ఒక ఆయాను ఏర్పాటు చేసి సంవత్సరం పాటుగా పిల్లలందరికీ నాణ్యమైన చదువు, మంచి పోషక విలువలు కలిగిన భోజనమును అందిస్తూ వారి యొక్క అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

విశాలాంధ్ర -వెలిగండ్ల: మండలంలోని రామ గోపాలపురం పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డిపై ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ బొబ్బ తిరుపతమ్మ సమాచారం లేకుండా 42 లక్షలకు తీర్మానం తీసుకోకుండా గ్రామస్తుల ప్రమేయం లేకుండా తీర్మానం ఇచ్చినట్లు పుట్టించి పని మొదలుపెట్టినట్లు సర్పంచి తెలిపారు వెంటనే పనిని ఆపి పంచాయతీ కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి అర్జీరూపన ఫిర్యాదు చేశారు.

ప్రకృతి వ్యవసాయంతోనే అందరికి మేలు

విశాలాంధ్ర-పిసీపల్లి : ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని నేరేడుపల్లి మారెళ్ళ గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద కంది సజ్జా మినుము వరి ఎర్ర మిరప మొదలగు పంటలకు నోటిఫైడ్ క్రాఫ్ ప్రీమియం కట్టుకోవచ్చునని రైతులకు తెలియజేశారు. రైతులు సాగుచేసిన పంటలకు ఈ క్రాఫ్ నమోదు చేసుకున్నట్లయితే దానికి అనుసంధానంగా అన్ని రకాల పథకాలు పొందినందుకు అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఎస్సైగా సాంబశివయ్య బాధ్యతలు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల ఎస్సైగా వి.సాంబశివయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు సిసిఎస్ నుండి వచ్చిన ఆయన గతంలో త్రిపురాంతకం,కొమరోలు మండలలో సమర్థవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాంబ శివరావును పోలీస్ సిబ్బంది అభినందించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి.అనిల్ కుమార్ విఆర్ కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిఘ ఉంచడం జరుగుతుందని చోరీల నియంత్రణకు జూదం పేకాట కోడిపందాలు నియంత్రణపై ఉక్కు పాదం మోపిన జరుగుతుందని తెలిపారు.

వైఎస్ జగన్‌ను కలిసిన శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర- కనిగిరి : వైసిపి స్టేట్ ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కన్వీనర్ సర్పంచ్ బత్తుల శ్రీనివాసులరెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి 2014 నుండి 2024 వరకు జరిగిన వరుస ఎన్నికల్లో నల్లగండ్లలో అందించిన మెజార్టీ గురించి సర్పంచ్‌గా చేస్తున్న అభివృద్ధిని గ్రామస్తులు కార్యకర్తలు అందిస్తున్న సహకారాన్ని శ్రీనివాసులరెడ్డి జగన్మోహన్ రెడ్డికి వివరించినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి శ్రీనివాస రెడ్డిని అభినందించి భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయాలని అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు బత్తుల శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

నేటితో ముగియనున్న పంటల బీమా గడువు

విశాలాంధ్ర-దొనకొండ: రైతులు సాగు చేసిన పంటలకు బీమా చేసుకునేందుకు నేటితో గడువు ముగుస్తుందంటూ ఏఓ వి.బాలక్రిష్ణనాయక్ తెలిపారు. మండలంలోని రామాపురం, లక్ష్మీపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏఓ బుధవారం చేపట్టారు. రైతులు సాగు చేసిన పంటలకు వ్యవసాయ సహాయకుల నుండి సర్టిఫికెట్లు పొంది ఈ రోజు సాయంత్రంలోగా బీమా కట్టుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ నగదు పడని వారు తమ సిబ్బంది వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే పంటలు సాగు చేసిన రైతులు ఈ-పంటలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

రియాజ్‌కు ఉప్పలపాటి, మెంటా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, సింగిల్ విండో డైరెక్టర్ వై రహిమల్లా, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, షేక్ సంధాని భాష తదితరులు బుధవారం ఒంగోల్ జనసేన కార్యాలయంలో రియాజ్‌ను మర్యాదపూర్వకముగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పంటలకు బీమా చేయించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి పి.జ్యోష్ణ దేవి

విశాలాంధ్ర - తర్లుపాడు : పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా తర్లుపాడు మండలంలోని గొల్లపల్లి, రోలుగుంపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి.జ్యోష్ణ దేవి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పథకాలు గురించి రైతులకు తెలియజేశారు.పిఎంఎఫ్బివై పంటల బీమా పథకము ఆగస్టు 14వ తేదీతో ముగుస్తుందని తెలియజేశారు.అర్హులైన రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులై నగదు జమ కాని రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి వారి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఖరీఫ్ ఈ పంట నమోదులో ప్రతి ఒక్క సర్వే నెంబర్ను రైతులు విధిగా నమోదు చేసుకోవాలని సూచించారు. గొల్లపల్లి గ్రామంలో సాగుచేసిన మెట్ట వరి పొలాలను సందర్శించి రైతులతో మెట్ట వరి సాగు పద్ధతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేందర్ గౌడ్,రైతు సేవ కేంద్రం సిబ్బంది గణేష్, గొల్లపల్లి, రోలుగుంపాడు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-దొనకొండ: స్వాతంత్ర వేడుకల సందర్భంగా శ్రీగౌతమి విద్యా సంస్థల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి సూచన మేరకు స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ నాని బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ ఛైర్స్, లెమన్ అండ్ స్పూన్, రన్నింగ్ రేస్, కబడ్డీ ఆటలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఆగష్టు 15న బహుమతులు అందించనున్నట్లు ప్రిన్సిపల్ నాని తెలిపారు.

కాచి వడపోసిన నీరు తాగాలి

విశాలాంధ్ర-దొనకొండ: విద్యార్థులు కాచి వడ పోసిన నీటిని మాత్రమే తాగాలంటూ జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ మరియు నివారణ మండలంలోని రుద్రసముద్రం, దొనకొండ పాఠశాలల్లో ఫ్లోరోసిస్ వ్యాధిపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. డెంటల్ ఫ్లోరోసిస్, బౌల్ లెగ్, స్కెటల్ ఫ్లోరోసిస్ రాకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థుల పళ్ళు పరిశీలించి ఫ్లోరోసిస్ భారిన పడిన వారిని గుర్తించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి చంద్రమౌళి, వైద్య సిబ్బంది ఉన్నారు.

వివాహ వేడుకల్లో 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని కే.అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఉడుముల లక్ష్మిరెడ్డి, రాజమ్మ దంపతుల కుమారుడు గోవర్ధన్ రెడ్డి, నాగ అభినయశ్రీల వివాహ మహోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలలో కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయభాస్కర్ రెడ్డి, సైకం సుబ్బారెడ్డి, మహంకాళి విజయ్, తాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చింతలపూడి గురు స్వామి రెడ్డి, కందుల సుబ్బారెడ్డి,తుమ్మా పిచ్చిరెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, వాకమళ్ల మహేష్ రెడ్డి, కందుల మల్లికార్జున రెడ్డి, ఎర్రం రెడ్డి మల్లికార్జున రెడ్డి, తాతిరెడ్డి మాల్యాద్రి రెడ్డి, తాతిరెడ్డి నరసారెడ్డి, పుట్ట కొండారెడ్డి, కోటపాటి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు గ్రామం లో టిడిపి నాయకులు ఆమడసాని బాలకేశవరెడ్డి, ఆమడసాని బాల చంద్ర రెడ్డి నూతన గృహ ప్రవేశం బుధవారం జరిగిన కార్య క్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. బాలకేశవరెడ్డి గృహప్రవేశంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ వ్రతం పూజా కార్యక్రమానికి హాజరయ్యారు అనంతరం కోవిలంపాడు టిడిపి నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్ (మహారాష్ట్ర) ఆమడసాని బాల చంద్ర రెడ్డి, ఆమడసాని బాలకేశవరెడ్డిలను పూల బొకేతో శాలువాతో ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందచేయడం జరిగింది. మండల టీడీపీ అధ్యక్షులు డా.బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, జర్నలిస్టు సంగిశెట్టి పీరయ్య నాయుడు టీడీపీ నాయకులు బొబ్బూరి రమేష్, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా,అట్లూరి రామకృష్ణం రాజు, బత్తుల వెంకటాద్రి ,క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకట కొండయ్య, పాలపర్తి నారాయణ రావు, షేక్ ఖలీల్, వెంకటస్వామి ఆర్మీ కాసి పీరా బాలకాశయ్య, నరసయ్య,కోటగిరి ప్రసాద్, చావా చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

డీ వార్మింగ్ ద్వారా నులిపురుగుల నివారణ

విశాలాంధ్ర -తాళ్లూరు: పశువులకు, జీవాలకు డీ వార్మింగ్ ద్వారా నులి పురుగులు నివారించుకోవచ్చని వీఏహెచ్ బ్రహ్మయ్య తెలిపారు. మండలంలోని తురపాలెం, మన్నేపల్లి, దారం వారి పాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు అందరూ ఈ-పంట నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి ఎం.వెంకటేశ్వర రెడ్డి, వీవీఏ అమృతలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర – బాపట్ల : మాదక ద్రవ్యాలు రవాణా చేసినా,విక్రయించినా,సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలలు,కళాశాలల్లో జిల్లా పోలీస్ అధికారులు బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించి, వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా విద్యార్థులను,యువతను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సమస్యగా మారిందన్నారు.వాటికి ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు. నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వలన మెదడుపై,మానసిక ఆరోగ్యం,అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణా,వినియోగం చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దేశ భవిష్యత్తు యువత,విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాపట్ల ఈగల్ సెల్,జిల్లా పోలీస్ అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.కావున యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలన్నారు. తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గంజాయి,ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నా,వినియోగిస్తున్నా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు కాల్ చేసి తెలియజేయాలన్నారు.సమాచారాన్ని పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు.

మైలవరం,ఉప్పలపాడుల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర – అద్దంకి : మొక్కజొన్నలు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. గురువారం మండలంలోని మైలవరం,ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మంగళవారం కురిసిన భారీ వర్షాలకు మొక్కజొన్న సాగు చేసిన పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు దివికోలు రాధాకృష్ణమూర్తి,భైరవునేని సుందరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు ఆత్మ బి.టి.యం శేషారావు తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ కోట్‌లు పంపిణీ

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ జి.రఘునాథ రెడ్డి రెయిన్ కోట్‌లు పంపిణీ చేశారు.కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్‌లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది,శానిటరీ ఇనిస్పెక్టర్ కరుణ,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఏల్చూరు-2 సర్వేయర్‌పై ఆరోపణలు

విశాలాంధ్ర – సంతమాగులూరు : ఏల్చూరు సచివాలయం-2లో గ్రామ సర్వేయర్ జి.కోటిలింగారావు ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి ఆయన విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు సర్పంచ్ మందా సూరిబాబు,కార్యదర్శులు పూర్ణచంద్,రత్నకుమారి ఆరోపించారు. ఎక్కడ నుంచి అయినా వారికి చెందిన యాప్‌లో హాజరు వేసుకునే సౌలభ్యం సర్వేయర్లకు ఉంది.ఇదే అవకాశంగా భావించి, కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని చెప్పారు.సాధారణంగా మండల,జిల్లా కేంద్రాల్లోని అధికారులతో సమావేశాలు ఉంటే పంచాయతీ కార్యదర్శికి చెప్పాల్సి ఉంటుంది. సదరు సర్వేయర్ ఎక్కడకు వెళ్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు.ఈ విషయంలో సంతమాగులూరు మండల సర్వేయర్ వినోద్ కుమార్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరడం జరిగింది.ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో అధికారులు ఆదేశాలు మేరకు విలేజ్ సర్వేయర్లకు గ్రామాల్లో సర్వే లక్ష్యాలను నిర్దేశించారు.ఆ పనిమీద మండలంలోని సర్వేయర్లు నిమగ్నమయ్యారు.ఎప్పటికప్పుడు సర్వే వివరాలను వీక్షణ సమావేశంలో అధికారులకు తెలియజేస్తున్నారు.ఇలాంటి పని ఒత్తిడిలోనూ ఆన్‌లైన్ నందు ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.ఈనేపథ్యంలో తమ సిబ్బందిపై నిరాదరణ ఆరోపణలు చేయడం తగదన్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని చెప్పారు.

అద్దంకిలో డీజిల్ దొంగలు అరెస్టు

విశాలాంధ్ర – అద్దంకి : రాత్రుల సమయాల్లో పార్కింగ్ చేసిన బస్సులు లారీలలో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు ముద్దాయిలను బుధవారం అరెస్టు చేసినట్లు అద్దంకి సీఐ సుబ్బరాజు తెలిపారు.బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు.ఈనెల 10వ తేదీ అద్దంకి రాంనగర్ పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న బస్సు నుంచి డీజిల్ దొంగతనం చేశారని బస్సు యజమాని శివశంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.దర్యాప్తులో భాగంగా బుధవారం సింగరకొండ వద్ద అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద నలుగురు ముద్దాయిలు పల్నాడు జిల్లాకు చెందిన బాణావత్ బాలబాదు నాయక్,బాణావత్ తులసి బాబు,శ్రీను నాయక్, రామావత్ దుర్గాప్రసాద్ నాయక్ నలుగురిని అరెస్టు చేసినట్లు చెప్పారు.వీరు ఒక టీంగా ఏర్పడి కారులో ఖాళీ క్యాన్లు వేసుకొని రాత్రుల సమయాల్లో రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న బస్సులు లారీలలో డీజిల్‌ను అపహరిస్తున్నట్లు చెప్పారు. గతంలో వారిపై సంతమాగులూరు కారంపూడి బండ్ల మెట్ల బట్టిప్రోలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాల కేసులో ఉన్నట్లు చెప్పారు. ముద్దాయిల నుంచి 150 లీటర్ల డీజిల్,ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర – చెరుకుపల్లి : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ ప్రజలలో అవగాహన పెంపొందించాలని మండల విద్యాధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు.బుధవారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు,సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు డెంగ్యూ,ఇతర సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి 12,000 కరపత్రాలు,150 గోడపత్రికలు మండలానికి చేరాయన్నారు.ఈ కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ,మెడికల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు,ఏఎన్ఎంలు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏల్చూరులో పథకాలపై గ్రీవెన్స్

విశాలాంధ్ర – సంతమాగులూరు : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అందని వారి కోసం ఏల్చూరు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పూర్ణచంద్ అధ్యక్షతన బుధవారం గ్రీవెన్స్ నిర్వహించారు.అతిథులుగా సర్పంచ్ మందా సూరిబాబు,మండల టీడీపీ నేత దుద్దేల చిన్న గాలెయ్య హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన దీపం,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను సర్వర్ సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

పొగాకు కొనుగోలు చేయాలి

- కలెక్టర్‌కు చవిటిపాలెం,గురిజేపల్లి రైతుల వినతి

విశాలాంధ్ర – సంతమాగులూరు : ఆరుగాలం పండించిన పొగాకు పంట దిగుబడులను సకాలంలో అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నామని బాపట్ల జిల్లా కలెక్టర్ జి.వెంకట మురళి ఎదుట రైతులు ఏకరువు పెట్టారు.బుధవారం సంతమాగులూరు మండలం చవిటిపాలెం,గురిజేపల్లి గ్రామాలకు చెందిన పొగాకు రైతులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా రెండు గ్రామాల రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.సుమారు 300 క్వింటాళ్ల పొగాకు బేళ్లు నిల్వ ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.అలాగే గ్రామ సచివాలయం అగ్రికల్చర్ సిబ్బంది నుంచి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ విషయంలో చొరవ తీసుకుని వెంటనే పొగాకు కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్,జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యంకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల రైతులు పరిటాల సుబ్బారావు,మర్లపాటి శివ రాంబాబు,వీరవల్లి శ్రీనివాసరావు,వీరవల్లి కోటేశ్వరరావు,వీరవల్లి వెంకటరావు, మాలెంపాటి వెంకటేశ్వర్లు, కోటిస్వామి,ఏడుకొండలు,కుటుంబరావు,చావా ఆదెయ్యలు పాల్గొన్నారు.

నేడు విద్యోన్నతి ఫౌండేషన్ ఉపకార వేతనాల పంపిణీ

విశాలాంధ్ర – జె పంగులూరు : పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా ఉపకార వేతనాలు గురువారం పంపిణీ చేస్తున్నామని విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాళ్ల వీరనారాయణ తెలిపారు.జె.పంగులూరు,ఇంకొల్లు,అద్దంకి మండలాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు జనవరి 5వ తేదీన ప్రతిభా పరీక్ష నిర్వహించామని అందులో ప్రతిభ కనబరచిన 30 మంది విద్యార్థులకు డాక్టర్ దూళిపాళ్ల షర్మిల ప్రియాంక ఆర్థిక సౌజన్యంతో దూళిపాళ్ల వెంకటేశ్వర్లు,బోడంపూడి రామమూర్తి స్మారక ఉపకార వేతనాలు రూ.3 లక్షలు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా గురువారం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-27 ఇంటర్మీడియట్ చదువుకునేందుకు విద్యార్థులకు అందిస్తారని తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

విశాలాంధ్ర - సంతమాగులూరు : డెంగీతో పాటు సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సంతమాగులూరు డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణప్రసాద్ సూచించారు.బుధవారం ఆయన ఏల్చూరులో పర్యటించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్, సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ మందా సూరి బాబు,మండల టీడీపీ నేత దుద్దేల చిన్న గాలెయ్య,కూటమి నేతలు పాల్గొన్నారు.

బలుసులపాలెం,తుమ్మలపాలెంల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రైతులకు ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు ఉన్నాయని సొసైటీలలో,డీసీఎంఎస్ పొన్నపల్లి యార్డులో అందుబాటులో ఉన్నాయని ఏడిఏ లక్ష్మి తెలిపారు.ప్రస్తుతానికి ఎరువులు కొరత లేదని రైతులు మొదటి దఫాకు సరిపడా తెలుగులో మాత్రమే తీసుకోవాలని సూచించారు. బుధవారం మండల పరిధిలోని బలుసులపాలెం,తుమ్మలపాలెం గ్రామాలలో ఏడిఏ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డాట్ సెంటర్ శాస్త్రవేత్త ఎం.ఉష మాట్లాడుతూ నీట మునిగిన పొలాల్లో మొదటిగా నీరు బయటకు తీసి మొదటి దఫా ఎరువులును వేసేటప్పుడు పోటాష్ ఎరువులు ఎకరాకు 15 కేజీలు చొప్పున వేసుకోవలసిందిగా సూచించారు. దీనివలన మొక్కలలో రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు అని ఆమె తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి బి. రామకృష్ణ,గ్రామ వ్యవసాయ సహాయకులు కెవి ద్రాక్షాయిని,బి.రాజ్ కుమార్,ప్రకృతి వ్యవసాయం వారు, రైతులు పాల్గొన్నారు.

డ్రైనేజ్ నీరు కాలనీలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలి: మాదాల

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయం అయినా మాజీ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీ నేషనల్ హైవే వారు నిర్మించిన డ్రైనేజ్ నీళ్లు కాలనీలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని బాపట్ల మాజీ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీ ప్రజల డిమాండ్ చేశారు. బాపట్ల-కర్లపాలెం రోడ్డు ఏజీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురు మాజీ ఎంపి మాదాల నారాయణస్వామి కాలనీలోని వర్షపు నీటిని నేషనల్ హైవే వారు రోడ్డుకి ఇరువైపులా నిర్మించిన సైడ్ డ్రైన్ నుండి లీక్ అవుతూ పేదల నివాసాల్లోనికి ప్రవేశిస్తున్న డ్రైనేజీ నీళ్లను వెంటనే బాపట్ల మున్సిపల్ కమిషనర్ తొలగించే చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం,ప్రగతిశీల మహిళా సంఘం బాపట్ల కార్యవర్గాలు డిమాండ్ చేశారు.తక్షణమే మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి మాజీ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీలో గల వర్షపు నీటిని తోడించాలి,మురుగు నీటి నివారణ చర్యలు చేపట్టాలని,దోమల నివారణ చర్యలు చేపట్టాలి,వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి ప్రజా ఆరోగ్య పరిరక్షణా చర్యలు చేపట్టాలని ప్రజలు,వివిధ ప్రజా సంఘాలు కోరారు.

ఐక్యతకు చిహ్నంగా జాతీయ జెండాను ఎగురవేద్దాం

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో 15 లక్షల మంది జనాభా ఉన్నారని జాతి సమైక్యతకు చిహ్నంగా ప్రతి ఒక్కరు ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.భారతదేశం 2070నాటికి సూపర్ పవర్ దేశంగా తయారవుతుందన్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం బాపట్ల కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జిల్లా కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ అమెరికా,చైనా అగ్ర దేశాల తర్వాత ఆర్థిక ప్రగతిలో భారతదేశం మూడో స్థానంలో నిలుస్తుందన్నారు.భారతదేశం 2047 నాటికి అభివృద్ధి సాధించే దిశగా ప్రధానమంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.ఈనెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారని చెప్పారు.ఈనెల 15వ తేదీన పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రజలందరూ హాజరు కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండుగను ప్రతి ఒక్కరు జరుపు కోవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,ఎక్సైజ్ శాఖ ఈ.ఎస్ వెంకటేశ్వరరావు,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో

ముందస్తు చర్యలపై దృష్టి సారించాలి

రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి

విశాలాంధ్ర-కొల్లూరు : కృష్ణా నదీ పరివాహక గ్రామాల్లో వరదలు సంభవించే సూచనలున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టడంపై సిబ్బంది దృష్టి సారించాలని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. బుధవారం కొల్లూరు మండలపరిషత్తు కార్యాలయంలో ఆమె ప్రభుత్వ యంత్రాంగానికి వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృష్ణా నదికి ఎగువ నుంచి వరద నీటి ప్రవాహం పెరిగి ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువకు నీటి విడుదల పెరుగుతున్నందున్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి బుధవారం సాయంత్రానికి 3.60 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈనీటి విడుదల మరింత పెరిగి గ్రామాలను వరద నీరు చుట్టుముడితే ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామంలో కేటాయించిన సిబ్బంది 25 గృహాలకు ఒక్కరు చొప్పున బాధ్యతలు తీసుకొని వారి యోగక్షేమాలపై దృష్టి సారించాలన్నారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలున్న సమయంలో అధికారుల ఆదేశాలను పాటిస్తూ ముదుగా తమకు కేటాయించిన గృహాలలోని వృద్ధులు, రోగులు, గర్భిణీలు, బాలింతలను కొల్లూరులో ఏర్పాటు చేసిన మూడు పునరావాస కేంద్రాలకు తరలించడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవా లన్నారు. అనంతరం ఆమె మండలంలోని పెసర్లంక అరవింద వారధి వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం గాజుల్లంకలో స్థానికు లకు వరదల సమయంలో అప్రమత్తంగా వ్యవహ రించడంతోపాటు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తూ వారి సూచనలను పాటించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాలకు లంక గ్రామాల ప్రజలు

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసే విధంగా వారిని సురక్షిత పునరావాస కేంద్రాలకు చేర్చే విధంగా చర్యలు చేపట్టినట్టు రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.రామలక్ష్మి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరద ఉధృతి రానున్న రెండు మూడు రోజుల్లో ఎక్కువగా వరద నీరు కృష్ణా నది పరివాహక ప్రాంతాలకు లంక గ్రామాలకు ఆవుల లంక,పెసర్లంక, పెదలంక, కిష్కిందపాలెం, పెనుమూడి వద్ద గల పల్లెపాలెం ఇతర లోతట్టు ప్రాంతాలకు వరద నీరు ఉధృతంగా వచ్చే విధంగా ఉందని,ఇందుకు సంబంధించి ప్రతి 25 గృహాలకు ఒక సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ను సహాయ కులుగా నియమించడం జరిగిందన్నారు. అదే విధంగా పునరావాస కేంద్రాలు, రవాణా,ఆహార పదార్థాలు పంపిణీ అవసరమైన త్రాగునీరు వంటి సహాయక చర్యలు చేపట్టే విధంగా ఎప్పటికప్పుడు ప్రజలను అధికారులను అప్రమత్తం చేస్తున్నామని ఆమె తెలిపారు.

సముద్రంలోనికి వేటకు మత్స్య కారులు ఎవరు వెళ్ళవద్దని ఆమె ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు.

బాలికల అదృశ్యం కేసును చేధించిన వేటపాలెం పోలీసులు

విశాలాంధ్ర - వేటపాలెం : మైనర్ బాలికల అదృశ్యం కేసును వేటపాలెం పోలీసులు విజయవంతంగా ఛేదించారు. చీరాల రూరల్ సీఐ శేషగిరి రావు,వేటపాలెం ఎస్సై జనార్దన్ మైనర్ బాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించి,క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు.వివరాలలోకి వెళితే బాపట్ల జిల్లా వేటపాలెం ఇంటర్మీడియట్ చదువు తున్న దేశాయిపేట,వేటపాలెం రైల్వే స్టేషన్ ప్రాంతాలలో నివసిస్తున్న ఇద్దరు మైనర్ బాలికలు చిన్ననాటి స్నేహితులు వారి తల్లిదండ్రులు బాగా చదువుకోవాలని మందలించడంతో సోమవారం ఉదయం కళాశాలకు వెళ్తున్నట్లు చెప్పి వెళ్లారు. కళాశాల ముగిసిన తర్వాత కూడా వారు ఇంటికి రాకపోవడంతో,బాలికల తల్లిదండ్రులు కళాశాలలో విచారించి,అదే రోజు సాయంత్రం వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వెంటనే వేట పాలెం ఎస్సై పి.జనార్దన్ కేసు నమోదు చేసి, విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎండి మోయిన్ పర్యవేక్షణలో,చీరాల రూరల్ సీఐ పి.శేషగిరిరావు నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందా లు ఏర్పాటయ్యాయి.బాపట్ల జిల్లా ఐటీ కోర్ టీం సాంకేతిక సహకారంతో, సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ మైనర్ బాలికల ఆచూకీ కోసం గాలించారు.సాంకేతిక సమాచారం ఆధారంగా గుంటూరు రైల్వే స్టేషన్ పరిసరాల్లో బాలికలు ఉన్నట్టు గుర్తించిన వేటపాలెం ఎస్సై వెంటనే అక్కడికి చేరుకుని,వారిని సురక్షితంగా వేటపాలెం తీసుకొచ్చారు.బాలికలు అదృశ్యమైన 24 గంటల లోపు వారి ఆచూకీని కనుగొని, తల్లిదండ్రులకు అప్పగించారు.విచారణలో బాలికలు చదువుపై శ్రద్ధ లేకపోవడంతో తల్లిదండ్రులు మందలించడంతో అలిగి ఇంటి నుండి వెళ్లిపోయినట్టు వెల్లడించారు. ఇద్దరికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చీరాల డీఎస్పీ మోయిన్,చీరాల రూరల్ సీఐ శేషగిరి రావు,వేటపాలెం ఎస్సై జనార్దన్,ఇంకొల్లు ఎస్సై సురేష్,ఐటి కోర్ బృందాన్ని,ప్రత్యేక బృందాల సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ దూడి అభినందించారు.

సూపర్ సిక్స్ -సూపర్ హిట్ పథకాలు

ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్

విశాలాంధ్ర- చీమకుర్తి: బుధవారం సాయంత్రం ఐదు గంటలకి కొల్లమల్లి గ్రామంలో ఓటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మొట్టమొదటి విడత 7000 రూపాయలు జమ చేసి సందర్భంగా రైతు సంబర సభ కార్యక్రమం జడ్పీ హైస్కూల్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవితాల్లో సంక్షేమ పథకాలు ద్వారా వెలుగు నింపుతున్నామని అన్నారు. అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా చదువుకునేటువంటి ప్రతి విద్యార్థికి విద్యార్థులకు అందరికీ 15 వేల రూపాయలు వేయటం జరిగిందని, అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులకు 7000 రూపాయలు వేయటం జరిగిందని, రేపు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారని, కాబట్టి సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ గా నిర్వహించామని తెలిపారు. కూటమి మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, చీమకుర్తి సొసైటీ ప్రెసిడెంట్ పూనాటి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, అధ్యక్షులు మండల రైతు నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జులు వివిధ అనుబంధ కమిటీ సభ్యులు నీటి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్తకు జైలు

విశాలాంధ్ర - రేపల్లె : భార్యను హత్య చేసిన కేసులు భర్తకు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 15 వేలు జరిమానా విధిస్తూ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి ఎస్సి డివి వెన్నెల బుధవారం తీర్పు ఇచ్చారని రేపల్లె పట్టణ సిఐ మల్లికార్జునరావు తెలిపారు.ఈ కేసు సంబంధించిన వివరాలు సీఐ మీడియా ప్రతినిధులకు వివరించారు.ఈ కేసులో బాధితురాలు అమర్తులూరి శబరి ముద్దాయి అమర్తులూరి అనిల్ కుమార్,కులాంతర వివాహం చేసుకున్నట్లు ఈ క్రమంలో భార్యకు ఇద్దరు మగసంతానం కలిగినట్లు బాధితురాలు గతంలో వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్గా పనిచేసినట్లు ఈ క్రమంలో బాధ్యతరాలికి ముద్దాయికి గత కొంతకాలం క్రితం మనస్పర్ధలు రాగా పిల్లలను తీసుకుని బేతపూడి గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నది.ఈ క్రమంలో ముద్దాయి తరచు బాధితురాలికి ఫోన్ చేసి నిన్ను ఎప్పటికైనా చంపేస్తాను అని బెదిరించినట్లు 26 జూన్ 23 సంవత్సరంలో అర్ధరాత్రి ఇంట్లో బాధితురాలు నిద్రపోతున్న సమయంలో అమర్తలూరి అనిల్ కుమార్ ఇనుప రాడ్డుతో తల పగలగొట్టినట్లు, చేతులు కూడా విరగగొట్టినట్లు శబరి తమ్ముడు చిలకలపూడి వెంకట లక్ష్మణరావు వచ్చేసరికి బాధితురాలు రక్తపు మడుగులో పడి ఉన్నట్లు ఏం జరిగిందని బాధితురాలిని తమ్ముడు అడుగగా అనిల్ కుమార్ వచ్చి హత్యాయత్నం చేసి నన్ను విచక్షణ రహితంగా ఇనుప రాడ్డుతో కొట్టినట్టు బాధితురాలు చెప్పి కోమాలోకి వెళ్లడం జరిగిందని తమ్ముడు వెంకట లక్ష్మణరావు రేపల్లె పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వై. సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి దాఖలు చేసినట్లు సీఐ తెలిపారు.బుధవారం రేపల్లె సెషన్ కోర్టులో కేసు విచారణకు రాగా బాపట్ల జిల్లా ఎస్పీ డిఎస్పి ఏ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేపల్లె పట్టణ సీఐ ఏ మల్లికార్జునరావు,కోర్టు కానిస్టేబుల్ మోక చిన్న వీర లంకయ్యలు సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సమయంలో కోర్టుకు హాజరపరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనగాని శ్రీనివాసమూర్తి కోర్టులో వాదోపవాదనలు వినిపించి నిందితుడిపై తగిన సాక్షాధారాలు నిరూపించడంతో రేపల్లె అసిస్టెంట్ సెషన్ జడ్జి వెన్నెల ఈ మేరకు బుధవారం తీర్పు ఇచ్చినట్లు సీఐ తెలిపారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు వివరించిన అప్పటి ఎస్సై సురేష్ నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చిన సిఐ మల్లికార్జునరావు,కోర్టు కానిస్టేబుల్ మోకా చినవీరలంకయ్యలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని సాయి ఒకేషనల్ కళాశాలలో ప్రజా సంకల్ప వేదిక ఆధ్వర్యంలో అవినీతి రహిత సమాజం కోసం విద్యార్థుల పాత్ర అనే అంశంపై ఆ కళాశాల లోని విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి హాజరై కళాశాల యాజమాన్యం పర్యవేక్షణ లో వ్యాస రచన పోటీలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రజా సంకల్ప వేదిక కార్యాలయ వర్గాలు ప్రాథమికంగా తెలియజేశారు

త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం

విశాలాంధ్ర - గిద్దలూరు : భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు ఆగస్టు 15 తేది స్వతంత్ర దినోత్సవము సందర్భంగా తిరంగా ర్యాలీ నిర్వహించాలి పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, మాజీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఆల పాటి సాయి చరణ్, పట్టణ బి జె వై ఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, పట్టణ ఒబిసి మోర్చ అధ్యక్షులు కొప్పుల నర్సింహులు, పట్టణ బూత్ అధ్యక్షులు జనార్దన్, కొప్పరపు వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ ఎంతో మంది పౌరుల త్యాగ ఫలితమే స్వాతంత్రము అని ప్రతి పౌరుడు తన గృహం మీద జాతీయ పతాకం ఆవిష్కరించి దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని కోరారు.

సహకార పరపతి సంగం బ్యాంకు చైర్మన్ కేతం శ్రీను

విశాలాంధ్ర -కంభం : కంభం సహకార పరపతి సంగం బ్యాంకు చైర్మన్ఎం గా ఎంఎల్ ఏ ముత్తుముల అశోక్ రెడ్డి నియమించినట్లు కేతం శ్రీనివాసులు తెలిపారు. నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు క్రమ శిక్షణ తో,ఉడతా భక్తితో రైతులకు సేవ చేస్తానని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన పొన్నపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గూడ వల్లి గ్రామానికి చెందిన రాయన పవన్ (20) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.బుధవారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతూ ముందు వెళుతున్న ట్రాక్టర్ను బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయాడు.ట్రాక్టర్ డ్రైవర్ క్షతగాత్రుని తన ట్రాక్టర్లోనే చెరుకుపల్లి ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే అతను మృతి చెందాడు.మృతునికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సమస్యలు పరిష్కరించాలి: మునిసిపల్ చైర్మన్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి హెడ్ పోస్ట్ ఆఫీస్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పోస్టల్ ఉన్నతాధికారులను కోరారు. హెడ్ పోస్ట్ ఆఫీస్లో సర్వర్ సమస్యలతో పాటు సిబ్బంది కొరత తక్కువగా ఉండడంతో నెల రోజులుగా ఖాతాదారులు సరైన సేవలను పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. ఖాతాదారుల ఫిర్యాదు మేరకు హెడ్ పోస్ట్ ఆఫీస్ను మున్సిపల్ చైర్మన్ సందర్శించారు. పోస్టల్ సేవలో జరుగుతున్న జాప్యం పై వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు సిబ్బంది కొరత తక్కువగా ఉండడంతో పాటు నెల రోజులుగా సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఖాతాదారులు సేవలను పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, సర్వర్ సమస్యలను తక్షణం పరిష్కరించడంతోపాటు సిబ్బంది కొరతను పరిష్కరించాలని పోస్టల్ అధికారులను మున్సిపల్ చైర్మన్ కోరారు.

పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బాపట్ల మండలం కంకటపాలెం,జమ్ములపాలెం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను రైతులతో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,ప్రాథమిక వ్యవసాయం సహకార సొసైటీ చైర్మన్ నక్కల వీర రాఘవయ్యరైతులు,నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉమామహేశ్వరం గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి కార్యకర్త , నూతన వరుడు మీనిగ కోటి, నూతన వధువు చొప్పరపు రాధా వివాహ కార్యక్రమానికి వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై నూతన వధువు వరుడు లకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు చింతా శ్రీనివాసరెడ్డి, దర్శి నియోజకవర్గ వైసిపి రైతు అధ్యక్షులు బంక నాగిరెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి సూది దేవర అంజయ్య, మాజీ ఎంపీటీసీ గుజ్జుల శ్రీనివాసరావు, చింతల అంజిరెడ్డి, చింతల కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాచర్ల సొసైటీ బ్యాంకు చైర్మన్గా జీవన్రెడ్డి

విశాలాంధ్ర - గిద్దలూరు : రాచర్ల సొసైటీ బ్యాంకు చైర్మన్ గా పలుగుంటిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, మెంబర్లుగా బత్తిని రాజశేఖర్, గువ్వా పిచ్చయ్య పదవీ స్వీకరణ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సొసైటీ బ్యాంకు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు సొసైటీ కమిటీ సభ్యులకు పూలమాల శాలువాలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, గిద్దలూరు సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, రామాపురం సొసైటీ బ్యాంకు చైర్మన్ భవనం పుల్లారెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు బత్తిని వెంకటేశ్వర్లు, మండల బీసీ నాయకులు నల్ల బోతుల శ్రీనివాసులు, సూర ఆదినారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తలపాటి దివాకర్, ఇప్పనగండ్ల అల్లావలి, సిరిగిరి వెంకటపతి, భూపని కాశయ్య, పాపిశెట్టి శ్రీనివాసులు, శివారెడ్డి, జనసేన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బాలిక కుటుంబ సభ్యులను పరామర్శ

విశాలాంధ్ర - గిద్దలూరు : రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలో చిన్నారి అంజలి కిడ్నాప్ కథ సుఖాంతమైంది. గుర్తుతెలియని వ్యక్తులు బాలికను ఎత్తుకు వెళ్లి పెద్దారవీడు సమీపం లో విడిచిపెట్టి వెళ్లిపోయారు. పోలీసులు కుటుంబ సభ్యుల వద్దకు చిన్నారిని సురక్షితంగా చేర్చారు. విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి చిన్నారి కుటుంబ సభ్యులను చిన్నారిని బుధవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. కిడ్నాపర్లను కనిపెట్టేందుకు ఇప్పటికే పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఇకమీద భయపడవలసిన అవసరం లేదని చిన్నారి తల్లిదండ్రులైనటువంటి పాపయ్యకు రాజేశ్వరికి ధైర్యం చెప్పారు.

ఈపురుపాలెం ములుపు కాలువకు అనుమతి

విశాలాంధ్ర - బాపట్ల : ఈపురుపాలెం మలుపు కాలువకు అనుమతిస్తూ,రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మత్స్య శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.బుధవారం,స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ మలుపు పరిష్కార దిశగా లైన్ డిపార్ట్మెంటుతో,రైతు,మత్స్యశాఖ సంఘ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం మాల కొండయ్య,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రొంపేరు కాలువ నుండి వరద నీటిని సముద్రంలోనికి పంపేందుకు కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.కుడి కాలువ వేటపాలెం స్ట్రెయిట్ కట్టుగా, ఎడమ కాలువ ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్టుగా పిలువబడుతుందన్నారు.ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ పనులు 1969,1971 దశకంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ అనే దానిని పొలాలలోని కాలువ నీళ్లను సముద్రంలోనికి పంపడం కోసం ఉద్దేశించ బడి నిర్మించబడిందని ఆయన తెలిపారు.ఆ ఉద్దేశంతోనే పట్టా పొలాలను ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు డబ్బు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు.పొలాలు ముంపుకి గురికాకుండా ఉండే ఉద్దేశంతో నిర్మించడం జరిగిందన్నారు.ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ అయినప్పటికీ అందులో మత్స్యకారులు బోట్లు రాక పోకలు చేస్తు చేపలు పట్టుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.కొంతమంది రైతులు లాభాపేక్ష కొరకు రొయ్యల,చేపల సాగుకు ఉప్పునీరు, మంచి నీరు కొరకు కాలువలు తవ్వగా అది మత్స్యకారులకు ఉపయోగకరంగా మారిందన్నారు. అక్కడ భూములు విలువ లేకపోవడం వలన దాన్ని ఎవరు పట్టించుకోలేదన్నారు.ఇప్పుడు భూమి రేట్లు పెరిగినందున,ఆ ప్రాంతంలో టూరిజం పెరగటం వలన ఇప్పుడు ఈ సమస్య తలెత్తిందన్నారు.స్ట్రెయిట్ కట్ నిర్మాణంలో రైతు యొక్క 49 సెంట్లు భూమి కొట్టుకుపోయిందని తెలిపారు. అందులో కొంత పట్టా భూమి,డీకే భూమి ఉందన్నారు.డ్రైనేజీ శాఖ వారు కాలువ వారిదని,దానిని వంపు తిప్పడానికి వీలు లేదని తెలిపారన్నారు. ఈపుడుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ పై అడవి పాలెంలోని 7 గ్రామాలు, వాడరేవులోని 6 గ్రామాలు,593 బోట్లతో 1126 మంది సొసైటీ సభ్యులు, 13 గ్రామాలు, 1303 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ ద్వారా మత్స్యకారులు వారి జీవనోపాధిని కొనసాగించటానికి హక్కు ఉండే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల మధ్య వైవిధ్యాలు, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరపై ఉంద న్నారు.ఏ ఒక వర్గానికి మంచి, మేలు చేయాలనే ఉద్దేశం లేదన్నారు.ఎవరి సమస్యలను వారు వివరించారని, ఇరువర్గాలు ఒక నిర్ణయానికి రావాలని, ఎవరికి నష్టం కలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి మాట్లాడుతూ మత్స్యకారుల కోరిక మేరకు గతంలో వారిపై పెట్టిన కేసులను రద్దు చేశామని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఇరువర్గాల మధ్య సమస్యను పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని, ఈ సమస్య రెండు మూడు రోజుల్లో పరిష్కారం అయ్యేది కాదని,ఇందుకు సంయమనం పాటించాలన్నారు. ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్,మత్స్యశాఖ డిడి గాలి దేవుడు,డ్రైనేజీ ఎస్ఈ మురళీకృష్ణ, సర్వే శాఖ ఏడి కనకరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాఘవరెడ్డి, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా,చీరాల ఆర్డీవో చంద్ర శేఖర్,బాపట్ల ఎమ్మార్వో సలీమా,చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ,మత్స్య శాఖ కమిటీ సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పెనుమూడి గ్రామంలో గల కృష్ణా నదికి ప్రకాశం బ్యారేజ్ నుండి నీటిని విడుదల చేసి ఉన్నందున పెనుమూడి గ్రామంలో గల పల్లిపాలెం తీరప్రాంత ప్రజలను కృష్ణా నదిలోకి వేటకు వెళ్ళవద్దని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు సూచించారు. బుధవారం పెనుమూడి కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులతో కలిసి సందర్శించారు.వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న నిర్వాసితులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలివెళ్లాలని సూచించారు.మండల ఇన్‌ఛార్జి ఆర్ఐ పెదలంక రాంబాబు,గ్రామ పంచాయతీ కార్యదర్శి అబిద్ హుస్సేన్, వీఆర్వో రామస్వామి,ఆర్ సి అధికా రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశ వర్కర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర - రేపల్లె : ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రేపల్లె డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు ఇచ్చారు.ఎన్ఎంయు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు రేపల్లె ఆర్టీసీ డిపో కార్యదర్శి ఎన్వీ సాగర్ తెలిపారు.డిపో గ్యారేజీలోని కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - మార్టూరు : హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో స్థానిక విజయనగర్ కాలనీలో నివసిస్తున్న అంబటి నాగేశ్వరరావు పుట్టుకతోనే రెండు కాళ్లు లేని వికలాంగ సోదరునికి మండలంలోని చిమ్మిరిబండ గ్రామంలో నివసిస్తున్న దుడ్డు అంజయ్య,దుడ్డు పెద్దమ్మాయి,దీర్ఘ కాలముగా అనారోగ్యంతో ఉన్నా దంపతులకు ఆర్థిక సహాయార్థం రూ. 10000లు,25 కేజీల బియ్యం బస్తా కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.అధ్యక్షులు పఠాన్ ఖాదరవల్లి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రతి నెల సహాయ సహకారాలు అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దాతలు కేబుల్ భాషా రూ. 2000,ఎస్ఎంబి రషీద్ రూ. 2000,రొంపిచర్ల వెంకటరెడ్డి రూ. 1000,ఎస్కే కాజీ గ్రానైట్ రూ. 1000,కోత మిషన్ షంషుద్దీన్ రూ. 1000,ఎస్కే శిలేమాన్ రూ. 500,వైష్ణవి హోటల్ వై.నాగేశ్వరరావు రూ. 1000లు సహాయం అందజేశారు. ఉపాధ్యక్షులు షేక్ భాషా కేబుల్, సెక్రటరీ పుట్ట అయ్యప్ప స్వామి,బొల్లాపల్లి పోలు,బి.బెన్ని బాబు,స్థానికులు వి.అంజిరెడ్డి, మార్తా శ్రీను,షేక్ అల్లాబక్షు,షేక్ హబీబా,జాష్టి సాంబశివరావు, ఏ.రామారావు, ఎం.జనార్ధన్, కే.హరిబాబు (రిటైర్ ఎస్.ఐ)లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య పిలుపునిచ్చారు. బుధవారం నిజాంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల,హరనాథ్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ముగింపు అనంతరం పల్లపట్ల ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.అనసూయ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల నిర్మూలనపై చైతన్యవంతులను చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చెప్పారు.మాదకద్రవ్యాల వాడకం రోజు రోజుకు పెరుగుతుందని,దాన్ని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ముఖ్యంగా యువత పెడదారి పడుతున్నారని,దానిని వ్యసనంగా మార్చుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు.ఇదిలాగే కొనసాగితే మానవతా విలువలు తగ్గిపోవడంతో పాటు కుటుంబాల విచ్ఛిన్నమై,ఆర్థిక,ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.యువతను మాదకద్రవ్యాల వినియోగం నుంచి విముక్తులను చేయడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.యువత డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్.కుమారస్వామి, నిజాంపట్నం పీఏసీఎస్ అధ్యక్షులు నరేష్ యాదవ్,కూచినపూడి పీఏసీఎస్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు (డీవీఆర్), అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలో మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు,మాజీ సైనికులు పాల్గొన్నారు.బాపట్ల కలెక్టర్ కార్యాలయం నుంచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాటు అధికారులు,ఉద్యోగస్తులు, మాజీ సైనికుల పాల్గొన్నారు. బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి,రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు,బాపట్ల జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్,జాయింట్ సెక్రటరీ పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు కె. ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్,పి. రాధాకృష్ణ మూర్తి, రుక్మధరరావు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డిప్యూటీ ఎంపీడీవో ఎన్.కుమారస్వామి

విశాలాంధ్ర - నిజాంపట్నం : దోమల వ్యాప్తి కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని,ప్రతి ఒక్కరూ తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని డిప్యూటీ ఎంపీడీవో ఎన్.కుమారస్వామి సూచించారు.బుధవారం నిజాంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డెంగ్యూ వ్యాధిని నివారించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రాలను పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభమైనందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిద్దాం డెంగ్యూ నుండి రక్షణ పొందుదామని పిలుపునిచ్చారు.పంచాయతీ కార్యదర్శులు ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామాల్లోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మోడి శ్రీనివాసరావు, ప్రవంతి, శివలీల,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ప్రత్యేక జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సిహెచ్. విజయ లక్ష్మి, ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.